

# నవభూమి

## తెలంగాణ

అనుబంధం

03 ఫిబ్రవరి,2025 సోమవారం పేజీలు:6

www.epaper.navabhoomi.in


## బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య

# ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

- మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణ
- బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి కుటుంబానికి బిఆర్ఎస్ అండగా ఉంటుంది



**కుత్బుల్లాపూర్- జనవరి 2:(నవభూమిప్రతినిధి)** "హైడ్రా ఏర్పాటు రియల్ ఎస్టేట్ రంగం కుదేలు తో అప్పుల పాలైన కొంపల్లికి చెందిన బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్యకు పాల్పడగా, ఈరోజు మాజీ మంత్రివర్యులు హరీష్ రావు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కొంపల్లిలోని వేణుగోపాల్ రెడ్డి నివాసంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తనప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య ప్రభుత్వ హత్యేనని, ప్రభుత్వ అసమర్థ పాలన - అనాలోచిత నిర్ణయాలతోనే రాష్ట్రంలో రియల్టర్ల, బిల్డర్ల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. పిల్లల పెళ్లిళ్ల కోసం చదువుల కోసం ఆపదలో ఉన్న వారు అమ్ముకుందామంటే ప్లాట్లు అమ్ముడుపోని దుస్థితి నెలకొంది. గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గారు రియల్ ఎస్టేట్ రంగంలో దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా, విదేశీ సంస్థలు పెట్టుబడులు పెట్టేలా హైదరాబాద్ ను పెట్టుబడులకు స్వర్గధామంగా మారిస్తే, నేడు కాంగ్రెస్ పాలకులు మాత్రం వారి అనాలోచిత నిర్ణయాలతో ప్రజలను భయపెట్టే విధంగా హైడ్రాను ఏర్పాటుచేసి పెట్టుబడులు ముంబై, నోయిడా, బెంగుళూరు వంటి ప్రాంతాలకు తరలిపోయే విధంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చారు. బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్యతో వారి కుటుంబ సభ్యులు దిక్కుతోచని పరిస్థితిలో ఉంటే ప్రభుత్వం కానీ, బిల్డర్ అసోసియేషన్ సభ్యులు ఎవరు వేణుగోపాల్ రెడ్డి కుటుంబాన్ని జీవితాంతం పరామర్శించక పోవడం బాధాకరం. రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ అంటే నాకు బాగా తెలుసు అని మాటల్లో చెప్పడం కాదు, మీరు వచ్చి వేణుగోపాల్ రెడ్డి కుటుంబంతో మాట్లాడండి, వారి కష్టాన్ని అర్థం చేసుకోండి, భవిష్యత్తులో మిగతా బిల్డర్లకు ఈ పరిస్థితి రాకుండా చర్యలు చేపట్టండి. బడబడ బిల్డర్ లతో సమావేశాలు నిర్వహించి రియల్ ఎస్టేట్ అంతా బాగానే ఉందని చెప్పడం కాదు, చిన్నచిన్న బిల్డర్ లతో మాట్లాడండి. రికార్డ్ తే గాని డొక్కాడని బిల్డర్లు ఎంతోమంది రాష్ట్రంలో ఉన్నారు. హెచ్ఎండిఏ, జీహెచ్ఎంసీ పరిధిలో ఆలస్యం ఎందుకు అవుతుంది. లంచాల పేరిట వేదింపులు ఎందుకు ఎక్కువవు తున్నాయి. ఎందుకు రాష్ట్రంలో ఈ పరిస్థితి నెలకొంది. మున్సిపల్ శాఖ మంత్రిగా మీరే ఉన్నారు. రియల్ ఎస్టేట్ రంగంపై సమీక్షా సమావేశం నిర్వహించండి. బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి కుటుంబానికి మా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది



## పాతబస్తీ, జీడిమెట్లలో

# అగ్ని ప్రమాదం

**హైదరాబాద్-నవభూమి:** రాష్ట్రంలో వరుస అగ్ని ప్రమాదాలు నగరవాసులను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఎప్పుడు ఎటువైపు నుంచి అగ్నిప్రమాదం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు. తాజాగా పాతబస్తి జీడిమెట్ల లో అగ్నిప్రమాదాలు జరిగాయి. పాతబస్తి, కిషన్ బాగ్ ఎక్స్ రోడ్ సమీపంలోని ఆదివారం తెల్లవారుజామున ఓ భవనంలోని సెల్లార్‌లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, కిషన్ బాగ్ కార్పరేటర్ సంఘటన ప్రదేశానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఆ భవనంలో ఉన్న వారిని పోలీసులు క్షేమంగా బయటకు తీసుకువచ్చారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అగ్ని ప్రమాదం వల్ల భవనం పై అంతస్తులోనూ దట్టమైన పొగ అలుముకుంది. బహదూర్ పురా ఎంఐఎం ఎమ్మెల్యే దగ్గరుండి సహాయక చర్యలు సమీక్షిస్తున్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. కాగా పాతబస్తీలో తరుచూ అగ్ని ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. గత కొద్ది రోజుల క్రితం మాదన్నపేట చౌరస్తాలో ఓ తుక్కు గోదాంలో మంటలు చెలరేగాయి. మంటలను అదుపు చేయడానికి.. అగ్నిమాపక సిబ్బంది దాదాపు ఆరుగంటల పాటు శ్రమించారు. ఇక రానున్నది వేసవికాలం కావడంతో అగ్నిప్రమాదాలు మరింత పెరిగే అవకాశం ఉంటుందని.. అందరూ జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. మరోవైపు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దాసరి సంజీవయ్య కాలనీలోని ఓ ఇంటిలో ఆదివారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగింది. జలగం సాయి సత్య శ్రీనివాస్ (32) ఇంటిలో మంటలు చెలరేగడంతో తీవ్రంగా గాయపడిన అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఆంధ్రప్రదేశ్, రాజమండ్రికి చెందిన సత్య శ్రీనివాస్, పటాన్‌చెరు, రుద్రారంలోని ఓ కెమికల్ కంపెనీలో పని చేస్తున్నాడు. మృతుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడా, లేక ప్రమాదవశాత్తు చెలరేగిన మంటలకు అగ్నికి ఆహుతయ్యాడా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి సమాచారం



## అందరి అంచనాలు

# తలకిందులు

- తెలంగాణలో లెక్క తేలిన బీసీ జనాభా.. అధికారికంగా ప్రకటించిన కమిటీ



**హైదరాబాద్-నవభూమి:** కేబినెట్ సబ్ కమిటీకి కులగణన నివేదికను ప్లానింగ్ కమిషన్ అధికారులు ఇచ్చారు. తెలంగాణలో 50 రోజుల పాటు కులగణన సర్వే జరిగింది. 1,03,889 మంది అధికారులతో ప్రభుత్వం కులగణన సర్వే చేయించింది. 96.9 శాతం కుటుంబాలను అధికారులు సర్వే చేశారు. 3.1 శాతం మంది సర్వేలో పాల్గొనలేదని కమిషన్ స్పష్టం చేసింది. 3.54 కోట్ల మందిని సర్వే చేసినట్లు అధికారులు వెల్లడించారు. తెలంగాణలో 55.85శాతం బీసీ జనాభా ఉన్నట్లు కమిటీ నివేదికలో ప్రకటించింది. తెలంగాణ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సబ్ కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా మంత్రి కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని తెలిపారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆశయం మేరకు సామాజిక, కులగణన సర్వే చేశామని అన్నారు. కేబినెట్ సబ్ కమిటీకి కులగణన సర్వే నివేదిక అందిందని చెప్పారు. తెలంగాణలో 96.9 శాతం కులగణన సర్వే జరిగిందని చెప్పుకొచ్చారు. 3.1 శాతం మంది సర్వేలో పాల్గొనలేదన్నారు. దేశంలో ఎక్కడా ఇలాంటి సర్వే జరగలేదని అన్నారు. బీసీ జనాభా లెక్కించాలనేది రాహుల్ ఆశయమని చెప్పారు. 1,03,889 మంది ఎన్యుమరేటర్లతో కులగణన సర్వే జరిగిందని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 3.54 కోట్ల మందిని సర్వే చేశారని చెప్పారు. ఎల్లుండి ఉదయం 10 గంటలకు కేబినెట్ సమావేశం జరుగుతుందని అన్నారు. ఫిబ్రవరి 4న కేబినెట్ ముందుకు కులగణన సర్వే నివేదిక తీసుకువస్తామని తెలిపారు. అసలైన పేదలను గుర్తించేందుకే కులగణన చేపట్టామని వివరించారు. బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే కులగణన జరిగిందని తెలిపారు. కులగణన సర్వే నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెడతామని అన్నారు. అసెంబ్లీ తీర్మానమైన తర్వాత.. బలహీన వర్గాల స్థితిగతుల మెరుగు కోసం చర్యలు తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు

# బీసీ కులగణన చర్చ

**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణ అసెంబ్లీ ఈ నెల 4వ తేదీ ప్రత్యేకంగా జరుగనుంది. ఉదయం 11 గంటలకు అసెంబ్లీ సమావేశం ప్రారంభం కానుంది. 11 గంటలకు కుల గణన సర్వేను సభలో ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. అయితే తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి రేవంత్ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే దీని కంటే ముందే బీసీ కులగణనపై ఓ నిర్ణయానికి రావాలని ప్రభుత్వం భావించింది. ఇందులో భాగంగానే కులగణన చేపట్టింది. అసెంబ్లీ సమావేశాల్లో బీసీ కులగణనపై చర్చించనుంది. దీని కోసం ఈ నెల 4వ తేదీన అసెంబ్లీ సమావేశం నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే కేబినెట్ సబ్‌కమిటీకి ప్లానింగ్ కమిషన్ అధికారులు కులగణన నివేదిక అందజేశారు. బీసీ రిజర్వేషన్లను పెంచడం కోసం కీలక నిర్ణయం తీసుకుని, పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానించి, ఆ తర్వాత కేంద్రానికి పంపే అవకాశాలు ఉన్నాయి. కులగణన సర్వేలో బీసీలు 55.85 శాతం ఉన్నట్లు సబ్‌కమిటీ నివేదికలో పేర్కొంది. ఈ నివేదిక ప్రకారం పథకాలు, రిజర్వేషన్ల అమలు చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేయనుంది. దీని కోసం న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా రిజర్వేషన్లు అమలు చేయడానికి రేవంత్ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి బీసీల కోటా 40 శాతం పెంచుతామని చెప్పారు.

# బొడ్రాయి వద్ద తాజా మాజీ సర్పంచ్ పూజలు



**రామగిరి-నవభూమి:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ నడిబొడ్డున ఉన్న బొడ్రాయి విగ్రహం వద్ద తాజా మాజీ సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీ రావు ఆదివారం పూజలు నిర్వహించారు. బొడ్రాయి, మహాలక్ష్మి, భూ లక్ష్మీ విగ్రహాలకు చీరలు కట్టించారు. పూజారి సౌమిత్రి కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల అనిత-రవీందర్ రావు, పల్లె మంజుల-తిరుమల్ రావు, పల్లె అమర పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌పై విమర్శలు చేయడం సరైనది కాదు



**రామగిరి-నవభూమి:** రామగిరి మండలం సెంటనరీ కాలనీ లో బీజేపీ మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ శనివారం జరిగిన పార్లమెంట్ లో కేంద్ర మంత్రి ఆర్థిక శాఖ నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతి ఉద్యోగస్తులకు వ్యాపారస్తులకు సామాన్యమైన కుటుంబాలకు కూడా లాభం చేకూర్చే విధంగా ఉందన్నారు. కానీ కొన్ని రాజకీయ పార్టీలు కేవలం వారి ఉనికి కోసమే మాట్లాడుతూ గతంలో 12 లక్షల రూపాయలు ఆదాయం ఉంటే 1, 10, ఆదాయ పన్ను చెల్లించే వారు, ఇప్పుడు ఆ పన్ను మినహాయింపు జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికి ఒక లక్ష పదివేలు మిగిలినట్టు అని అలాగే ధరలు కూడా దిగే అవకాశాలు ఉంటాయని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ దేశ ప్రజల కోసం ఆలోచించే పార్టీ అని ఒకవేళ రాజకీయం కోసమే అనుకుంటే పోయిన సంవత్సరము ఈ యొక్క బడ్జెట్ పెట్టి ఉంటే ఇంకొక 100 సీట్లు పెరిగేవని, కానీ బీజేపీ స్వార్థం కోసం కాకుండా దేశ ప్రజలకు సద్వినియోగం కోసం పాటుపడే పార్టీ బిజెపి అని. దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచ దేశాలలో ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వం సాధించడం ఒక విజయం, అలాగే ప్రపంచ దేశాలలో ఒక అగ్రగామి దేశం గా ఉంచేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న నాయకుడు నరేంద్ర మోదీ అని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు విమర్శలకు కూడా ఒక అర్థం ఉండాలని ఏదైనా మంచి చేస్తే మంచి అని చెప్పాలని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయవద్దని ఆ పార్టీలకు హితువు పలికారు. ఆదాయం పన్ను విషయంలో రాష్ట్ర ఉద్యోగులు సింగరేణి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 2 నవభూమి:** మండల పరిధిలోని రాజరాజేశ్వరి విద్యాలయంలోని రాజాపురం గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 2000-01 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం రోజున ప్రధానోపాధ్యాయులు పుల్లారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మా గురువు వల్ల ఈరోజు ఉన్నత స్థాయిలో ఉన్నామని, ఆ రోజులలో దండించడం క్రమశిక్షణ, ప్రేమతో మాట్లాడటం, మంచిగా చదువుకోవడం వల్ల మా కుటుంబాలు బాగున్నాయి, మేము ఈ స్థాయిలో ఉన్నామని పూర్వ విద్యార్థులు అన్నారు.



# శ్రీ శ్రీ జగదాంబ భవాని మాత, శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ వారి 18వ వార్షికోత్సవం

- శ్రీ శ్రీ తపస్వి బాల బ్రహ్మచారి జగద్గురు రామ్ రామ్ మహారాజ్ ఆశీస్సులతో అంగరంగ వైభవంగా ప్రారంభమైన వాటి కోసం మహొూత్సవం



**వికారాబాద్ ఫిబ్రవరి 2 నవభూమి జిల్లా ప్రతినిధి-** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ తండా లో శ్రీ శ్రీ శ్రీ జగదంబ భవాని మాత మరియు శ్రీ శ్రీ జగద్గురు సేవాలాల్ మహారాజ్ 18 వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఆలయ ధర్మకర్త డిసిసిబి డైరెక్టర్ ఎన్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో ఉదయం నుండి గణపతి పూజ పుణ్య హావచనము యజ్ఞ ప్రతిష్ట నవగ్రహ ఆరాధన రుత్విక్ వరణం మరియు రుద్రాభిషేకం నిర్వహించారు ఆదివారం శ్రీ దుర్గా వాహనం నవగ్రహవాహనం అష్టదిక్పాలక హెూమం పెద్ద ఉమెన్ తల పీఠాధిపతి శ్రీ శ్రీ వెంకట దాసుల వారి ఆధ్వర్యంలో గీతా యజ్ఞం తీర్థ ప్రసాద కార్యక్రమం జరుగుతుంది తదుపరి చండీ సహిత విగ్రహం జరుగును సోమవారం ఫిబ్రవరి 3న అమ్మవారికి పంచామృత అభిషేకం విశేష పంచాభిషేకం అలంకరణ స్వస్తి వచనము పల్లకి సేవ ఫిబ్రవరి 4న మంగళవారం విశేష అలంకరణ సేవా ఆశీర్వచనము అమ్మవారికి ప్రత్యేక అలంకరణ కీర్తన ప్రసాదాలు ఉంటాయని ఆలయ కమిటీ ధర్మకర్త మండలి చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ ఎన్ కిషన్ నాయక్ మరియు ఆలయ కమిటీ ఇన్చార్జి పరశు రాం నాయక్ తెలిపారు ఈ పూజా కార్యక్రమాలు ప్రధాన అర్చకులు మల్లేశం స్వామి సిద్దేశ్వర స్వామి శివతేజ స్వామి చైతన్య స్వామి వారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా శివ స్వాములకు బిక్ష అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అష్టదశ 18 వ వార్షికోత్సవం కార్యక్రమానికి వివిధ ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన సూచించారు










# మొరంగపల్లిలో క్రికెట్ టోర్నమెంట్

- టోర్నమెంట్ దాత నీలి మహేందర్ ముదిరాజ్
- సీజన్ 3 విన్నర్స్ లెవెన్ స్టార్ లయన్స్ జట్టు మొదటి బహుమతి 5000
- రెండవ బహుమతి 3000

**మోమిన్ పేట్-నవభూమి:** వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని మొరంగపల్లి గ్రామంలో ఎం పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ ని మొరంగపల్లి గ్రామానికి చెందిన యువకులు నాలుగు జట్లుగా ఏర్పడి టోర్నమెంట్ ఆడారు. ఈ టోర్నమెంట్ ని బిజెపి నేత మహేందర్ ముదిరాజ్ తన సొంత నిధులతో నిర్వహించడం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదర్శాలను పునికి పుచ్చుకొని ఆయన స్ఫూర్తితో వివిధ రకాల క్రీడలను మహేందర్ ముదిరాజ్ నిర్వహిస్తున్నాడు. తన సొంత గ్రామమైన మొరంగపల్లిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి పలువురికి ఆదర్శంగా నిలిచాడు. ఈ సందర్భంగా మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇలా సొంత నిధులతో క్రీడలు నిర్వహించడం పట్ల యువకులకు మానసికొల్లాసం మరియు శారీర దృఢత్వం మెరుగుపడుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్ఫూర్తితో తను ముందుకు వెళుతున్నట్లు మహేందర్ తెలిపారు. మునుముందు కూడా ఇలాంటి క్రీడలు నిర్వహించి యువకులలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వారిలోని సృజనాత్మకతను





మెరుగుపరుచుకునేలా ప్రోత్సహిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మొరంగపల్లి గ్రామానికి చెందిన యువకులు పాల్గొన్నారు

# ఘనంగా ఉస్కమల్ల పున్నంచందు పుట్టినరోజు వేడుకలు





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 01 (నవభూమి):** భీమారం మండల కేంద్రం లో అవడం క్రాస్ రోడ్ దగ్గర కాంగ్రెస్ నాయకులు యూత్ నాయకులు అందరూ కలిసి ఘనంగా ఉష్కమల్ల పున్నంచందు జన్మదిన వేడుకలు ఈరోజు ఘనంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన ఫోటోఫ్రేమ్ ని అందించి ఘనంగా చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోడేటి రవి, మాజీ జెడ్పిటిసి జర్పుల రాజ్ కుమార్ నాయక్, తాజా మాజీ సర్పంచ్ దుర్గం మల్లేష్, గోదరి తిరుపతి, వనపర్తి రమేష్, గుండు తిరుపతి, ఉష్కమల్ల శ్రీనివాస్, పూసాల రమేష్, కొత్త ఫోటు సత్తిరెడ్డి,పాకురుద్దీన్, యూత్ నాయకులు బోయిన శ్రీనివాస్ యాదవ్, అమరగని రాజకుమార్ యాదవ్, ప్రశాంత్ యాదవ్, దాసరి ప్రకాష్, ప్రవీణ్, రాజేష్, చెనేల్లి రగు, జరుపుల రమేష్, రాకేష్, అంజి నాయకులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

**వికారాబాద్ ఫిబ్రవరి 2 నవభూమి జిల్లా ప్రతినిధి-** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మోమిన్ పేట మండలం టేకులపల్లి మాజీ ఎంపిటిసి మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడుశ్రీనివాస్ రెడ్డి సోదరుడి నూతన గృహప్రవేశానికి %ం% పిల్లల పుట్టుపంచెలు కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మోమిన్ పేట్ మండల పార్టీ అధ్యక్షులు డి వెంకట్ పిఎసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి నాయకులు వేణుగోపాల్ రెడ్డిమాజీ కౌన్సిలర్ లిగోపాల్ ముదిరాజ్ మాజీ సర్పంచ్ శ్రీ రాములు,కృష్ణ రెడ్డి మోమిన్ పేట్ మండల యువజన విభాగం అధ్యక్షులు తిరుపతిరెడ్డి నాయకులు వెల్చాల్ ప్రతాప్ రెడ్డి, బిచ్చన్న,అనూప్ రెడ్డి,వీరేశం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.






# తెలంగాణ బిజెపి ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే కేంద్రాన్ని నిలదీయాలి

- చేవెళ్ల కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్ డిమాండ్
- రాష్ట్ర వాటా 13 వేల కోట్లు ఇవ్వకపోవడం దుర్మార్గమైన ఫాసిస్టు చర్య
- బిజెపి ఎంపీలు చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి
- లేని పక్షంలో తెలంగాణ ద్రోహులుగా చరిత్రలో మిగిలిపోతారు
- కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరిస్తుంది



**చేవెళ్ల జనవరి 02 నవభూమి :** బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రస్తుత కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి జరిగిన తీవ్ర అన్యాయం పై తెలంగాణ బిజెపి ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా బీమ్ భరత్ అన్నారు. అసెంబ్లీ, పార్లమెంటరీ ఎన్నికల సమయంలో ఇక్కడి నుండి మాయ మాటలు చెప్పి గెలుపొందిన 8 మంది ఎంఎల్ఏ లు, 8 మంది ఎంపీలు, వారిని నమ్మి ఓట్లు వేసి గెలిపించిన తెలంగాణ ప్రజల పక్షాన కేంద్రాన్ని నిలదీసి తమ చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని, లేని పక్షంలో తెలంగాణ ద్రోహులుగా చరిత్రలో మిగిలిపోతారని ఘాటు అన్నారు. రైతులు , మధ్యతరగతి ప్రజలు, పది వేలు బ్యాంకు రుణం తీసుకుని చెల్లించకపోతే ప్రజలను ముక్కు పిండి వసూలు చేసే అధికారులు, గుజరాత్ దొంగలు, దోపిడీ దారులు వ్యాపారం ముసుగులో వేల కోట్లు దోచుకొని దర్జాగా దేశం దాటి పారిపోతుంటే, వారి పై చర్యలు తీసుకోకపోగా, వారి వేల కోట్ల రుణాలను నిస్సిగ్గుగా మాఫీ చేస్తున్న అవకాశవాద, దమననీతిని, ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ అన్నట్టు గబ్బర్ సింగ్ టాక్స్ (జిఎస్టి )పేరుతో, మరొక పక్క తెలంగాణా రాష్ట్రం నుంచి దాదాపు 26 వేలకోట్లు వసూలు చేస్తున్న కేంద్రం, అందులో రాష్ట్రానికి రావాల్సిన న్యాయమైన వాటా 13 వేల కోట్లను కూడా ఇవ్వక పోవడం దుర్మార్గ మైన ఫాసిస్టు చర్య అని మండిపడ్డారు. బీజేపీ కుంటి ప్రభుత్వానికి ఊత కర్రలుగా ఉన్న చంద్రబాబు, నితీష్ కుమార్ లు పాలిస్తున్న ఆంధ్ర, బీహార్ రాష్ట్రాలకు నిధులు కేటాయించి, 8 మంది ఎమ్మెల్యేలను 8 మంది ఎంపీ లను గెలిపించిన తెలంగాణా రాష్ట్రానికి మాత్రం గాడిద గుడ్డును కేటాయించారని ఎద్దేవా చేశారు. ఇది నూటికి నూరు శాతం భారత రత్న అంబేద్కర్ రాష్ట్రాలకి కేటాయించిన హక్కులను ఉల్లంఘించడమేనని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు నిరసన గా రానున్న శని వారం నాడు రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసనను తెలియ చేసే కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పిలుపు నిచ్చిన నేపథ్యం లో ప్రలందరూ పాల్గొని , తెలంగాణా ప్రజల నిరసన సెగ డిల్లీ కేంద్ర పెద్దలకు చూపించాలను పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , మొయినాబాద్ మండల అధ్యక్షులు మాణయ్యా, వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి , ,కేబుల్ రాజు,బి, సత్యనారాయణ, మహేందర్ రెడ్డి, బిక్షపతి , మాజీ సర్పంచ్ వీరభద్ర, యూత్ కాంగ్రెస్ నాయకులు పెంటరెడ్డి , కే సంజీవరెడ్డి, జి. గణేష్ వీరభద్ర స్వామి, కనగల రాజు సర్దార్ నగర్ మార్కెట్ డైరెక్టర్ కొత్త జైపాల్ రెడ్డి , బాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, జి. నర్సింగ్ రావు, మాజీ జడ్పీటీసీ భాస్కర్, కుమార్ యాదవ్ , హిమాయత్ నగర్ రమేష్, అజీజ్ నగర్ మాజీ సర్పంచ్ రాజేందర్ యాదవ్ , మండల ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచ్లు అన్నీ సంఘాల అధ్యక్షులు వైస్ ప్రెసిడెంట్‌లు, మాజీ ఎం పి టి సి లు, యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ చైర్మన్మలు ,మహిళా నాయకులు పాల్గొన్నారు

# మద్యం మత్తులో హెచ్‌డి క్యాంపు మేనేజర్ నానా హంగామా

- విధులు నిర్వహిస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీపై దౌర్జన్యం
- ఎన్ బి ఎక్ష్ రూమ్ లోని గేటు పాస్ లు చిందర వందర
- తన వాహనానికి అడ్డుగా వస్తే ఉద్యోగం ఉండదు అని బెదిరింపులు
- చోద్యం చూస్తున్న సెక్యూరిటీ ఆఫీసర్స్

**రామగిరి-నవభూమి:** ఆర్జీ-3 పరిధిలోని ఎన్.బీ.ఎక్స్ పొట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బందిపై ఆర్జీ-3 పరిధిలోని ఓసి- 1 విస్తరణ ప్రాజెక్టు లో ఓబి వెలికితీత పనులు నిర్వహిస్తున్న హెచ్ డి క్యాంప్ మేనేజర్, మద్యం మత్తులో నానా హంగామా చేసిన ఘటన ఆదివారం ఉదయం షిఫ్ట్ లో చోటుచేసుకుంది.. ఉదయం షిఫ్టులో ఎన్.బీ.ఎక్స్ గేట్ వద్ద విధులు నిర్వహిస్తున్న ఎస్ అండ్ పి సి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్, ఎంహెచ్ 34 బీఆర్ 6870 నెంబర్ గల బోలోరో వాహనాన్ని వెహికల్ పాస్ లేని కారణంగా లోపలికి వెళ్లేందుకు అనుమతి లేదని తెలుపగా, మద్యం మత్తులో ఉన్న హెచ్



డి క్యాంప్ మేనేజర్, డ్యూటీలో ఉన్న తనను దుర్భాషలాడుతూ, రూమ్ లోని ఇతర ఫైల్స్ కిందపడి వేసి, చైర్ నీ తన్ని విరగొట్టి నానా బీభత్సం సృష్టించాడని, నీవు ఉద్యోగం ఎలా చేస్తావో, పిఓ కి చెప్పి ఉద్యోగం తీపిస్తానని బెదిరింపులకు గురి చేసాడని సదరు సెక్యూరిటీ గార్డ్ ఆందోళన వ్యక్తం చేశాడు. నియమా నిబంధనలు పాటిస్తూ, సింగరేణి సంస్థకు చెందిన ఆస్థులు కాపాడెందుకు విదులు నిర్వహిస్తున్న తనను అకారణంగా, ఒక ప్రైవేటు సంస్థకు చెందిన మేనేజర్ బెదిరింపులు గురి చేసిన విషయాన్ని పీఓ, ఎస్ఎస్ఓ లకు తెలియజేశానని, బాధ్యతగా విధులు నిర్వహిస్తున్న నాలాంటి సెక్యూరిటీ గార్డు లపై విచక్షణ మరిచి బెదిరింపులకు గురి చేసిన వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశాడు. ఇదివరకే సెక్యూరిటీ గార్డ్ లను బెదిరిస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కంప్లైంట్ కూడా ఇవ్వకుండా సెక్యూరిటీ ఆఫీసర్స్ ఎందుకు చోద్యం చూస్తున్నారో తెలీడం లేదు

# కేంద్ర బడ్జెట్‌పై గార్లలో సిపిఎం రాస్తారోకో

**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 2:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చెయడాన్ని నిరసిస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గార్లలో రాస్తారోకో నిర్వహించారు. స్థానిక నెహ్రూ సెంటర్ లో బైఠాయించి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్లమెంటు లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ శక్తుల కు ప్రయోజనం చేకూర్చే బడ్జెట్ అని ఆరోపించారు. బడ్జెట్ ఏ మాత్రం పేదలకు, కార్మికులకు, మధ్యతరగతి కి చెందిన వారికి ఉపయోగకరంగా లేదని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ఎనిమిది మంది బిజెపి ఎంపీలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న రాష్ట్రానికి రావాల్సిన వాటా కేటాయింపు చేయించడంలో విఫలం అయ్యారని మండి పడ్డారు. బయ్యారం ఉక్కు కర్మాగారం,సాగునీటి ప్రాజెక్టు ల జాతీయ హెూదా,ఐటి ఆర్ పునరుద్ధరణ తదితర అంశాలపై బిజెపి ఈ బడ్జెట్ లో జీరో కేటాయింపులు చేసి హీరో గా నిలిచిందని చురకలు అంటించారు. గత పదేళ్లుగా ప్రధాని నరేంద్రమోడీ పాలనలో అన్ని రకాలుగా నష్టపోయిన రాష్ట్ర ప్రజలు, కార్మికులను బిజెపి పార్టీ మూడవ సారి ముచ్చటగా మోసం చేసిందని మండి పడ్డారు.అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా బడ్జెట్ కేటాయింపులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో నాయకులు అంబటి వీరాస్వామి,ఎస్. కె.మౌలానా,జి.వీరభద్రం,వి.వీరభద్రం,టి.నాగేశ్వరరావు,ప్రవీణ్ ,రాంబాబు, కోటయ్య,భాషా,సాయి,రాజేష్, వెంకన్న, ఎల్లయ్య, రాము,నవీన్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మర్పల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దానని లక్ష్మయ్యను పరామార్శించిన వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ ఫిబ్రవరి 2 నవభూమి జిల్లా ప్రతినిధి-** కొద్ది రోజుల క్రితం మోమిన్ పేట్‌లి మండలం సీనియర్ నాయకుడు రాళ్ళ గుడుపల్లి గ్రామ పార్టీ నాయకులు మర్పల్లి మార్కెట్ కమిటీ, వైస్ చైర్మన్ దానిని లక్ష్మయ్య అమ్మగారు చనిపోవడంతో ఈరోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఈ కార్యక్రమంలో మోమిన్ పేట్ మండల పార్టీ అధ్యక్షులు డబ్బాని వెంకట్ పిఏసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి మాజీ కౌన్సిలర్ గోపాల్ ముదిరాజ్‌లి, మాజీ సర్పంచ్ శ్రీ రాములు,కృష్ణ రెడ్డిలి, మోమిన్ పేట్ మండల యువజన విభాగం అధ్యక్షులు తిరుపతిరెడ్డినాయకులు వెల్చాల్ ప్రతాప్ రెడ్డి, బిచ్చన్న, అనూప్‌రెడ్డి,వీరేశం, శేఖర్ అంజయ్య, రామచంద్రయ్య, నారాయణ, నారాయణ రెడ్డి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ కరాటే పురస్కార్ అవార్డుకు జూల శ్రీనివాస్ ఎంపిక



**రామకృష్ణాపూర్-నవభూమి-** ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ కరాటే పురస్కార్ అవార్డుకి రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన జూల శ్రీనివాస్ ఎంపికయ్యారు. శ్రీనివాస్ ప్రతి సంవత్సరం 2000 మంది విద్యార్థిని, విద్యార్థులకు కరాటే శిక్షణ, సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణను అందజేస్తున్నారు. 20 సంవత్సరాల అనుభవం కలిగిన కరాటే కోచ్ శ్రీనివాస్ ని కేశవ్ కరాటే అకాడమీ ఇండియా వారు గుర్తించి జుల శ్రీనివాస్ కి గత నెల 21వ తారీకు హైదరాబాదులో కేశవ్ కరాటే అకాడమీ ఇండియా వారు బిర్లా టెంపుల్ ఆడిటోరియంలో మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా కోచ్ జూల శ్రీనివాస్ ని డిస్టిక్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ మంచిర్యాల ప్రెసిడెంట్ విజ్జిగిరి రవి,ప్రధాన కార్యదర్శి మాటూరి శివమహేష్, కోశాధికారి ఎనగందుల వెంకటేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీలంక, బంగ్లాదేశ్, సౌత్ అరేబియా, క్రీడాకారులు మాస్టర్లు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

**పాల్వంచ ఫిబ్రవరి 2 నవభూమి ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కు కొత్వాల స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రం పూర్తిగా నిర్ల క్ష్యం చేసిందన్నారు. సామాన్య ప్రజలకు నేరుగా లబ్ది చేకూరే ఎలాంటి పథకం లేదన్నారు.

## తెలంగాణ బిజెపి ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే కేంద్రాన్ని నిలదీయాలి

- చేవెళ్ల కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్ డిమాండ్
- రాష్ట్ర వాటా 13 వేల కోట్లు ఇవ్వకపోవడం దుర్మార్గ మైన ఫాసిస్టు చర్య
- బిజెపి ఎంపీలు చిత్త శుద్ధి ని నిరూపించుకోవాలి.. లేని పక్షంలో తెలంగాణ ద్రోహులుగా చరిత్ర లో మిగిలిపోతారు



**చేవెళ్ల ఫిబ్రవరి 02 నవభూమి :** బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రస్తుత కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి జరిగిన తీవ్ర అన్యాయం పై తెలంగాణ బిజెపి ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా బీమ్ భరత్ అన్నారు. అసెంబ్లీ, పార్లమెంటరీ ఎన్నికల సమయంలో ఇక్కడి నుండి మాయ మాటలు చెప్పి గెలుపొందిన 8 మంది ఎంఎల్ఏ లు, 8 మంది ఎంపీలు, వారిని నమ్మి ఓట్లు వేసి గెలిపించిన తెలంగాణ ప్రజల పక్షాన కేంద్రాన్ని నిలదీసి తమ చిత్త శుద్ధి ని నిరూపించుకోవాలని, లేని పక్షంలో సిగ్గు శరం లేని ద్రోహులుగా చరిత్ర లో మిగిలిపోతారని ఘాటు వ్యాఖ్యలతో తెలంగాణ బిజెపి ఎంపీలను భీం భరత్ హెచ్చరించారు. సామాన్య రైతు, మధ్యతరగతి ప్రజలు, పది వేలు బ్యాంకు రుణం తీసుకుని చెల్లించక పోతే ప్రజలను ముక్కు పిండి వసూలు చేసే అధికారులు, గుజరాత్ దొంగలు, దోపిడీ దారులు వ్యాపారం ముసుగులో వేల కోట్లు దోచుకొని దర్జాగా దేశం దాటి పారి పోతుంటే, వారి పై చర్యలు తీసుకోకపోగా, వారి వేల కోట్ల రుణాలను నిస్సిగ్గుగా మాఫీ చేస్తున్న అవకాశ వాద దమన నీతిని ప్రజా క్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ తెలిపినట్టు గబ్బర్ సింగ్ టాక్స్ పేరుతో (జి ఎస్ టి )పేరుతో ఒక పక్క తెలంగాణా రాష్ట్రం నుంచి దాదాపు 26 వేలకోట్లు వసూలు చేస్తున్న కేంద్రం, అందులో రాష్ట్రానికి రావాల్సిన న్యాయమైన వాటా 13 వేల కోట్లను కూడా ఇవ్వక పోవడం దుర్మార్గ మైన ఫాసిస్టు చర్య అని మండిపడ్డారు. బీజేపీ కుంటి ప్రభుత్వానికి ఊత కర్రలుగా ఉన్న చంద్రబాబు, నితీష్ కుమార్ లు పాలిస్తున్న ఆంధ్ర, బీహార్ రాష్ట్రాలకు నిధులు కేటాయించి, 8 మంది ఎమ్మెల్యేలను 8 మంది ఎంపీ లను గెలిపించిన తెలంగాణా రాష్ట్రానికి మాత్రం గాడిద గుడ్డును కేటాయించారని ఎద్దేవా చేశారు. ఇది నూటికి నూరు శాతం భారత రత్న అంబేద్కర్ రాష్ట్రాలకి కేటాయించిన హక్కులను ఉల్లంఘించడమేనని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు నిరసన గా రానున్న శని వారం నాడు రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసనను తెలియ చేసే కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పిలుపు నిచ్చిన నేపథ్యం లో ప్రలందరూ పాల్గొని ,తెలంగాణా ప్రజల నిరసన సెగ డిల్లీ కేంద్ర పెద్దలకు చూపించాలను పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , మొయినాబాద్ మండల అధ్యక్షులు మాణయ్యా, వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి , ,కేబుల్ రాజు, బి, సత్యనారాయణ, మహేందర్ రెడ్డి, బిక్షపతి , మాజీ సర్పంచ్ వీరభద్ర, యూత్ కాంగ్రెస్ నాయకులు పెంటరెడ్డి , కే సంజీవరెడ్డి, జి. గణేష్ వీరభద్ర స్వామి, కనగల రాజు సర్దార్ నగర్ మార్కెట్ డైరెక్టర్ కొత్త జైపాల్ రెడ్డి , బాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, జి. నర్సింగ్ రావు , మాజీ జడ్పీటీసీ భాస్కర్ , కుమార్ యాదవ్ , హిమాయత్ నగర్ రమేష్ , అజీజ్ నగర్ మాజీ సర్పంచ్ రాజేందర్ యాదవ్ , మండల ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచ్లు అన్నీ సంఘాల అధ్యక్షులు వైస్ ప్రెసిడెంట్ లు, మాజీ ఎం పి టి సి లు, యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ చైర్మన్మ్ లు , మహిళా నాయకులు పాల్గొన్నారు

## లక్ష డప్పులు -వెయ్యి గొంతులు

- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- అసంపెల్లి సంపత్

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 2 (నవభూమి ):** హైదరాబాద్ లో ఈనెల 7వ తేదీన జరిగే లక్ష డప్పులు వేయి గొంతులు సామాజిక సంస్కృతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి, ఈ నెల మూడో తేదీన చెన్నూరుకు వచ్చేస్తున్న మందకృష్ణ మాదిగ కు మాదిగ బిడ్డలు అందరు విచ్చేసి, తమ జెండాలను, ఎజెండాలను, పార్టీలను పక్కనపెట్టి కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ కోటపల్లి మండల్ సోషల్ మీడియా కన్వీనర్ అసంపల్లి సంపత్ పిలుపునిచ్చారు. సందర్భంగా తన మాట్లాడుతూ...ఒక జాతి యొక్క హక్కుల కొరకై మాదిగ, మాదిగ ఉపకులాల కొరకై 30ఏండ్ల సుదీర్ఘ పోరాటం చేసి జాతి హక్కులను కాపాడడానికి తమ యొక్క ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బుజస్కందల పై వేసుకొని ఇంతింతై వటుడింతై అన్నట్టు ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ఖండంతరాలు దాటించిన,దళిత దళపతి,పద్మశ్రీ అవార్డు గ్రహిత, అణగారిన వర్గాలకు ఆత్మగౌరవాన్ని నేర్పిన నేత, మంద కృష్ణ మాదిగ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ,ఏబీసీడీ వర్గీకరణ అనేది రాజ్యంగా బద్ధం అయినా హక్కు కాబట్టి ఆగస్టు 1-2024 నాడు సుప్రీం కోర్ట్ తీర్పు ఇస్తే ఆ తీర్పు ను కొంతమంది స్వార్ధ రాజకీయాల కొరకు, ఏబీసీడీ వర్గీకరణ ను అడ్డుకోవడానికి కుటిల ప్రయత్నాలు చేస్తున్నరు, అందుకోసం అని హైదరాబాదులో జరిగే లక్ష డబ్బులు వేయి గొంతులో సామాజిక సంస్కృతి కార్యక్రమాన్ని



విజయవంతం చేయాలని కోరారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**చేగుంట ఫిబ్రవరి 3 నవభూమి-** చేగుంట మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో సాక్షివిలేకరి వీరేశం కూతురు వివాహ వేడుకల్లో దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి చేగుంట మండల పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి నార్సింగి మండల పార్టీ అధ్యక్షులు బాబు జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి చేగుంట తాజా మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్ చందాయ్ పేట్ మాజీ ఉపసర్పంచ్ సంతోష్ అల్లం శ్రీకాంత్ శ్రీనివాస్ చెట్ల తిమ్మాయిపల్లి తాజా మాజీ సర్పంచ్ మోహన్ రాథోడ్ దాసు చలపతి రాజు తదితరులు పాల్గొన్నారు



# వికారాబాద్ నియోజకవర్గానికి 4.50 కోట్ల ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు

## మేకవనంపల్లిలో నూతన సీసీ రోడ్ల పనుల ప్రారంభం

## జిల్లా దిశా కమిటీ మెంబర్ వడ్ల నందు





**వికారాబాద్ ఫిబ్రవరి 02 నవభూమి జిల్లా ప్రతినిధి–** మారుమూల గ్రామాలను అభివృద్ధికి పరిచేందుకే భారత ప్రభుత్వ విప్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో కేంద్రం నిధుల నుంచి మొట్టమొదటిసారిగా వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పెట్ మండలంలోని మేకవనం పల్లి గ్రామ సిసి రోడ్ నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్, జిల్లా దిశా కమిటీ సభ్యులు "వడ్ల నందు", డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు ఆశీరెడ్డి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేకేయంఆర్ ఫౌండర్ రాములు, మోమిన్ పెట్ మండల్ మాజీ అధ్యక్షుడు భుజంగరెడ్డి, మోమిన్ పెట్ మండల్ మాజీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మోమిన్ పెట్ మండల కిషన్ మోర్చా అధ్యక్షులు రాజిరెడ్డి, జే.సంగారెడ్డి, విట్టల స్వామి, జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్, మర్పల్లి మండల ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల లక్ష్మయ్య, శ్రీశైలం గౌడ్, బిజెపి ధార్మిక్ సెల్ కన్వీనర్ మోహన్ రెడ్డి, ప్యాట శంకర్, జి యాదగిరి, రాములు, పి.నితీష్ రెడ్డి, కే.సంతోష్ రెడ్డి, కే.శ్రీనివాస్,జె.వెంకట్ గౌడ్,వి.సంతోష్ కుమార్, కోట్పల్లి శ్రీనివాస్, టి. సుభాష్ గౌడ్,జై.కిరణ్ కుమార్, జి మహేష్, న్.రాజేష్, జె కిరణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జూపల్లిని కలిసిన వీపనగండ్ల మండల,, యువ నాయకుడు భరత్ రెడ్డి

**వీపనగండ్ల, ఫిబ్రవరి 3 నవభూమి–** తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ని వీపనగండ్ల గ్రామ కాంగ్రెస్ యువ నాయకుడు భరత్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ యువకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భరత్ రెడ్డి మాట్లాడుతూ,,, గ్రామ పరిధిలోని వివిధ సమస్యల గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లుగా తెలిపారు. గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని చెప్పినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల కాంగ్రెస్ పార్టీ యువకులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# 7న జరిగే లక్ష డప్పులు వేల గొంతులు గోడ పోస్టర్ ఆవిష్కరించిన,, ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ నాయకులు



**వీపనగండ్ల ఫిబ్రవరి 3 నవభూమి–** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి ఏడవ తేదీన జరిగే హైదరాబాదులోని ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్డులో జరిగే వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమ గోడ పత్రికను మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మొ లకలపల్లి పరశు రాము మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7 వ తేదీన హుస్సేన్ సాగర్ చుట్టూ నిర్వహిస్తున్న వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమంలో ప్రతి మాదిగ బిడ్డ సంకన డప్పు వేసుకొని కదిలి రావాలని కోరారు. రిజర్వేషన్ల గురించి ఆయా రాష్ట్రాలు నిర్ణయం తీసుకుని అధికారం సుప్రీంకోర్టు ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోవడం చాలా బాధాకరమని అన్నారు. 1000 గొంతులు లక్షల డబ్బుల కార్యక్రమంతోనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి సీనియర్ నాయకులు దేవని రమేష్ మాదిగ, మీసాల శ్రీను, ఎమ్మార్పీఎస్ పానగల్ మండల అధ్యక్షుడు దయ్యపు కృష్ణ మాదిగ, చిన్నంబావి మండల అధ్యక్షులు రామకృష్ణ మాదిగ, బండారు విష్ణు, ప్రవీణ్, మీసాల రాజశేఖర్, మీసాల గంగులు,నాని కరుణాకర్ పాల్గొన్నారు.

# నేడు మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు, విజయవంతం చేద్దాం

## టిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్ పిలుపు



**జడ్చర్ల నవభూమి ప్రతినిధి :** జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీ లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను విజయవంతం చేయడానికి టీఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు భారీ ఎత్తున తరలిరావాలని బాలానగర్ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం జడ్చర్ల పట్టణంలో జరిగే రక్తదాన శిబిరంలో అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని కోరారు. బలమైన పార్టీ క్యాడర్ను సంపాదించుకొని ఎంతోమంది అభిమానులను సంపాదించిన డాక్టర్ లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు. పేదల క్షేమం కోసం, వారి శ్రేయస్సు కోసం పరితపించే డాక్టర్ లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు భవిష్యత్తులో మరెన్నో జరుపుకోవాలని రమేష్ నాయక్ ఆకాంక్షించారు

# మాజీ ప్రజా ప్రతినిధులు ఇంట్లో, మున్సిపల్ వర్కర్స్ పనిచేయకుండా చూడండి: జలాల్

**కొత్తగూడెం ఫిబ్రవరి 2 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం మున్సిపాలిటీలో గత నెల మున్సిపల్ పాలకవర్గం గడువు ముగిసినప్పటికీ అనేక వార్డులలో మున్సిపల్ కార్మికులు ఆయా మాజీ ప్రజాప్రతినిధుల ఇండ్లలో పని చేస్తుండడం బాధాకరమని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ అన్నారు. మున్సిపల్ వర్కర్స్ ను వార్డులలో ప్రజా అవసరాల కోసం ఉపయోగించుకోవాలని ఇన్చార్జి వార్డు ఆఫీసర్స్ ప్రజల సమస్యల పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. ఇన్చార్జి వార్డ్ ఆఫీసర్స్,సంబంధిత మున్సిపల్ అధికారులు మాజీ ప్రజా ప్రతినిధుల మీద ప్రతి అవసరానికి సలహాలు సూచనలకు ఆధారపడకుండా అధికారులంతా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు.

# సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం కోసం నిధులు మంజూరు: జిల్లా పర్యాటక అధికారి కల్వరాల నరసింహ





**వీపనగండ్ల, ఫిబ్రవరి 3 నవభూమి–** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో ఎస్సీ ప్రణాళిక ద్వారా సీసీ రోడ్ల, డ్రైనేజీ నిర్మాణం కోసం మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాలతో 26 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు జిల్లా పర్యాటక అధికారి కల్వరాల నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, గత అక్టోబర్ నెలలో మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి గ్రామంలోని సి.సి రోడ్లు, డ్రైనేజీ సమస్య గురించి వివరించగా స్పందించిన మంత్రి చొరవ తీసుకొని గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయించడం సంతోషకరమని అన్నారు. ఆదివారం గ్రామంలో డ్రైనేజీ నిర్మాణం పరిశీలించినట్లు తెలిపారు. వారం రోజుల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ డైరెక్టర్



**చెగుంట ఫిబ్రవరి 3 నవభూమి–** చేగుంట మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో వీరేశం కూతురు వివాహ వేడుకల్లో చేగుంట మాజీ ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి రఘురాములు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మాజీ వార్డ్ మెంబర్ బోయిన భూషణం, ప్రముఖ సంఘ సేవకులు అయితా పరంజ్యోతి, నాయకులు జిఒకటి రాజా గౌడ్, ఇబ్రహీంపూర్ మాజీ ఎంపిటిసి బెదిరబోయిన నాగభూషణం, ఎల్లం, జగదిష్ ఆంజనేయులు యాదగిరి, పాల్గొన్నారు

# దశదిన కర్మలో పాల్గొన్న మంత్రి తుమ్మల

**దమ్మపేట ఫిబ్రవరి 2 నవభూమి:** రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలోని కుకాలకుంట సుధారాణి ఇటీవల మృతిచెందగా ఆదివారం ఆమె దిశదిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు

# పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ









**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 02 (నవభూమి):** భీమారం మండల కేంద్రంలోని కొత్తగూడెం కాలనీలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయం నిర్మాణానికి ఆదివారం రోజున భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వి9 న్యూస్ చానల్ ఛైర్మన్ తంగళ్ళపల్లి అరుణ్ కుమార్, మరియు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయిని శ్రీకాంత్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దలు దెబ్బేటి శంకర్, సుంకరీ దుర్గయ్య, దెబ్బెటీ రాములు, గోస్కుల కొమురయ్య, దాసరి చంద్రమౌళి, దాసరి రమేష్, పందుల తిరుపతి, దాసరి మధు, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు పోగుల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు గొప్ప వరం లాంటిది: మాజీ సర్పంచ్ నాగభూషణం



**చేగుంట ప్రతినిధి ఫిబ్రవరి 02 (నవభూమి):** మెదక్ జిల్లా చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో బెదరమైన సత్తయ్య గారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గౌరవనీయులు మెదక్ ఎంపీ మాధవనెని రఘునందన్ రావు సహకారంతో ఇబ్రహీంపూర్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేగుంట మండల బిజెపి సీనియర్ నాయకుడు, ఇబ్రహీంపూర్ ఎక్స్ సర్పంచ్ బెదిరమైన నాగభూషణం, ఇబ్రహీంపూర్ బిజెపి బూత్ అధ్యక్షులు బింగి కుమార్, మాణికరి రమేష్, సీనియర్ నాయకులు గుర్రాల రాములు,బెదిరమైన ఆంజనేయులు, గుర్రాల సురేష్ బోయిని సత్తయ్య,బేగంపేట జగదీశ్వర్, మైసన్న గారి రవి,లక్ష్మణ్,నీల స్వామి, మొయ్య స్వామి,గుర్రాల వంశీకృష్ణ పాల్గొని ఇట్టి చెక్కును అందజేయడం జరిగింది

# నేడు ప్రజావాణి

**కొత్తగూడెం ఫిబ్రవరి 2 నవభూమి ప్రతినిధి:** సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు.ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30కు ప్రజావాణి ప్రారంభ మవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు

# భద్రాచలంలో ప్రెస్‌క్లబ్‌ల సంయుక్త సమావేశం

- జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి జరగాలి
- పట్టణ ప్రెస్ క్లబ్‌ల అధ్యక్ష, కార్యదర్శులు




**భద్రాచలం జనవరి 31 నవభూమి ప్రతినిధి :** భద్రాచలం పట్టణ ప్రెస్ క్లబ్ ల అధ్యక్ష, కార్యదర్శుల సంయుక్త సమావేశం సీనియర్ పాత్రికేయులు తోటమల్ల బాలయోగి అధ్యక్షతన భద్రాచలం పట్టణంలోని అన్నమయ్య హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ఈ సమావేశంలో భద్రాచలం పట్టణంలో ఉన్న 11 ప్రెస్ క్లబ్ ల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు. జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూము, ఇందిరమ్మ ఇళ్ల పథకం, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులో రాయితీ, జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ప్రైవేట్ ఆసుపత్రిలో ఫీజుల్లో రాయితీ, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి



స్థల సేకరణ తదితర అంశాలపై సమావేశానికి హాజరైన పాత్రికే యులం దరూ స్పందించారు. అందరూ ఏకతాటిపై నిలిస్తే జర్నలిస్టుల సంక్షేమం సాధ్యమవు తుందని ముక్తకంఠంతో పేర్కొన్నారు. ఈ అంశాలపై మళ్లీ వచ్చే ఆదివారం సమావేశం అవుదామని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బీవీ రమణారెడ్డి, మొబగాపు ఆనంద్ కుమార్, అనిల్ రెడ్డి, కుప్పాల నాగరాజు, సోముల మురళి, సోమరౌతు శ్రీనివాసరావు, పోకల శ్రీనివాస్, రెడిన్ రమేష్, పిల్లి రాజ్, ఈశ్వర్, పూనెం ప్రదీప్ కుమార్, తామరపల్లి ఆనంద్, కృష్ణ ప్రసాద్, అన్వేష్ రెడ్డి, రవి, నాయుడు, రామారావు, వర్ధన్, మహిసాక్షి రామాచారి, గుమ్ములూరి శ్రీనివాసరావు, రేపాక రామారావు, రావడి రంజిత్ ఆనంద్, పులిపాటి రవీందర్, గుమ్మడపు దుర్గా ప్రసాద్, గూడూరు అనీల్, సాయి కౌసిక్, రహీం తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ క్రికెట్ కప్






**మణుగూరు ఫిబ్రవరి 2 నవభూమి ప్రతినిధి:** ఈ టోర్నమెంట్లో ప్రెస్ క్లబ్ టీం, పోలీస్ టీం, సింగరేణి ఆఫీసర్స్ టీం అక్రియు రెవెన్యూ అధికారుల టీమ్ పాల్గొనడం జరిగింది. ఈ టోర్నమెంట్ లో భాగంగా మొదటగా సింగరేణి ఆఫీసర్స్ టీం ప్రెస్ క్లబ్ టీమ్ తో జరిగిన మొదటి మ్యాచ్లో ఐదు వికెట్ల తేడాతో విజయం సొంతం చేసుకుంది. ప్రెస్ క్లబ్ టీం మొదటిగా బ్యాటింగ్ చేస్తూ 51 పరుగులకు ఆల్ అవుట్ అయ్యారు. మణుగూరు ఆఫీసర్స్ టీం లోని మనోహర్, అండర్ మేనేజర్ అత్యంత ప్రతిభ కనబరుస్తూ 3 ఓవర్లు బౌలింగ్ చేసి ఐదు వికెట్లు సాధించాడు. తరువాత బ్యాటింగ్ ప్రారంభించిన ఆఫీసర్స్ టీం 7 ఓవర్లలోనే ఆరు వికెట్లు కోల్పోయి విజయం సాధించారు. ఈ టీంలో మనోజ్ కుమార్, అండర్ మేనేజర్ అత్యధికంగా రెండు ఫోర్ల సాయంతో 20 పరుగులు చేసి మణుగూరు ఆఫీసర్స్ టిం విజయంలో కీలకపాత్ర వహించిన బౌలర్

మనోహర్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రకటించడం జరిగింది. ఈ విజయంతో మణుగూరు ఆఫీసర్ టీం ఫైనల్ కు అర్హత సాధించింది. రెండవ మ్యాచ్ రెవెన్యూ టీం మరియు పోలీస్ టీం మధ్య జరిగిన మ్యాచ్లో, పోలీస్ టీం 8 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్లో అడుగు పెట్టింది

ముందుగా బ్యాటింగ్ చేసిన పోలీస్ టీమ్ లోని గోవిందు ఒక సిక్సర్ మూడు ఫోర్ లతో 22 పరుగులు సాధించాడు మరియు సత్యనారాయణ ఒక సిక్సర్ ఒక ఫోర్ సాయంతో 19 పరుగులు సాధించాడు. పోలీస్ టీం నిర్ణయిత 12 ఓవర్లో ఏడు వికెట్లు కోల్పోయి 92 పరుగులు సాధించారు. రెవెన్యూ టీం లోని మస్తాన్ 58 పరుగులు ఇచ్చి విలువైన మూడు వికెట్లు పడగొట్టాడు. 83 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన రెవెన్యూ టీం లోని శ్రీకాంత్ అత్యధికంగా 4 ఫోర్ల సహాయంతో 34 పరుగులు చేశాడు. చివరివరకు నువ్వా నేనా అంటూ సాగిన మ్యాచ్లో చివరకు పోలీస్ టీం 8 పారుగులతో విజయం సాధించింది. ఈ టీంలోనీ

గోపాల్ 14 పరుగులు ఇచ్చి రెండు కీలక వికెట్లు పడగొట్టడం అయింది. పోలీస్ టీం విజయం లోని బ్యాటర్ ఈ గోవింద్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు ఎంపికయ్యారు. ఫైనల్ మ్యాచ్ మణుగూరు ఆఫీసర్స్ టీం మరియు పోలీస్ టీం మధ్యన జరిగిన మ్యాచ్లో పోలీస్ గేమ్ పరుగుల తేడాతో విజయం సాధించిందిముందుగా బ్యాటింగ్ చేసిన పోలీసు టీం నిర్ణయిత 12 ఓవర్లో 5 వికెట్లకు 103 పరుగులు చేశారు పోలీస్ టీం లోని గోవిందు 2 సిక్సర్లు ఐదు ఫోర్లతో 52 పరుగులు 103 పరుగుల చేదనలో మణుగూరు ఆఫీసర్స్ టీం 7 వికెట్ల నష్టానికి 86 పరుగులకు మాత్రమే చేసి పరాజయం పాలైంది ఈ టీంలో బిందు సాగర్ సీనియర్ అండర్ మేనేజర్ 5 ఫోర్ల సహాయంతో 39 పరుగులు చేసి జయంగా నిలవడం జరిగింది. ఈ ఫైనల్ మ్యాచ్లో గోవింద్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపిక చేయబడ్డారు. గోవింద్ ఉత్తమ బ్యాట్స్మెన్ గా, మనోహర్ ఉత్తమ బౌలర్ గా, సర్వర్ నబి ఉత్తమ వికెట్ కీపర్ గా లక్ష్మి లక్ష్మీపతి గౌడ్ జనరల్ మేనేజర్ మరియు రవీందర్ రెడ్డి, డి.ఎస్.పి, చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ డిజిఎం పర్సనల్, సింగ్ శ్రీనివాస్, సీనియర్ పిఓ, పర్సనల్ డిపార్ట్మెంట్, మరియు వెంకట్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ అధికారులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు

